'గాంధీ' డిప్యూటీ సూపరింటెండెంట్‌గా..

## ప్రొఫెసర్ సునీల్‌కుమార్



బన్సీలాల్‌పేట, ఆగస్టు 20: గాంధీ దవాఖాన డిప్యూటీ సూపరింటెండెంట్‌గా ప్రొఫెసర్ కె.సునీల్ కుమార్ నియమితులయ్యారు. జనరల్ సర్జరీ విభాగంలో ఆయన ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఆయన నిజామాబాద్ నుంచి ఇక్కడికి వచ్చారు. 1982లో గాంధీ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్, 1993లో ఉస్మానియా నుంచి ఎమ్మెస్ పూర్తి చేశారు. జనరల్ సర్జన్‌గా ఆయన గాంధీతో పాటు నిజామాబాద్, భువనగిరి ప్రభుత్వ దవాఖానల్లో పనిచేశారు. అలాగే, డాక్టర్ సుభోద్‌కుమార్‌ను కూడా డిప్యూటీ సూపరింటెండెంట్‌గా నియమించారు.

## ఉపాధి కోర్సులకు ఉచిత శిక్షణ

కాచిగూడ, ఆగస్టు 20: నేషనల్ కంప్యూటింగ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సాఫ్ట్‌వేర్ రంగంలో రాణించడానికి తెలంగాణ వ్యాప్తంగా యువతీ యువకులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ కోర్సుల్లో ఉచిత ఆన్‌లైన్ శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నేషనల్ కంప్యూటింగ్ కౌన్సిల్ డైరెక్టర్ అడపా వెంకట్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన కాచిగూడలో విలేకరులతో మాట్లాడుతూ.. సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హ్యాకింగ్ కోర్సులు, పీజీ డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్, మాస్టర్ ప్రోగ్రాం డేటాసైన్స్, పీజీ డిప్లొమా కంప్యూటర్ అప్లికేషన్ కోర్సుల్లో 3 నుంచి 6 నెలల వరకు ఆన్‌లైన్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు దేశ, విదేశాల్లో విస్తృతమైన ఉపాధి అవకాశాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, పీజీ, ఇంజినీరింగ్ చదువుతున్నా, పూర్తి చేసిన యువకులు ఈ నెల 31వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు 95058 00047, www.nationalcomputingcouncil.comలో సంప్రదించాలని సూచించారు.

# పాత నేరస్తుడు, రిసీవర్ అరెస్టు

### నిందితుల వద్ద నుంచి ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం

మారేడ్‌పల్లి, ఆగస్టు 20: జల్సాలకు అలవాటు పడి.. సెల్‌ఫోన్లను దొంగిలిస్తూ తప్పించుకొని తిరుగుతున్న ఓ పాత నేరస్తుడిని, చోరీ సొత్తును కొనుగోలు చేసిన రిసీవర్‌ను కూడా తుకారాంగేట్ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. నిందితుల వద్ద నుంచి 6 సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి ప్రాంతానికి చెందిన ప్రవీణ్ కుమార్ అలియాస్ పవన్(25) హౌజ్ కీపింగ్ పనులు చేస్తున్నాడు. డబ్బులు సరిపోకపోవడంతో సులభంగా సంపాదించాలనే లక్ష్యంగా సెల్‌ఫోన్ల చోరీ బాట పట్టాడు. అతడిపై నగరంలోని పలు పోలీస్ స్టేషన్లలో కేసులు కూడా ఉన్నాయి. 14 కేసుల్లో పలుమార్లు జైలుకు సైతం వెళ్లివచ్చాడు. అయినప్పటికీ అతడు బుద్ధి మార్చుకోలేదు. ఈ నెల 16న ఓ బాధితుడు తన సెల్‌ఫోన్ చోరీకి గురైనట్టు పేర్కొంటూ తుకారాంగేట్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సోమవారం ఇద్దరు యువకులు తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గంగా జమున హోటల్ సమీపంలో అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా.. చేసిన నేరాన్ని అంగీకరించారు. దీంతో చోరీలకు పాల్పడుతున్న పవన్‌తో పాటు రిసీవర్‌ను కూడా అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్టు పోలీసులు పేర్కొన్నారు.

## రైల్లోంచి పడి వ్యక్తి మృతి

మారేడ్‌పల్లి, ఆగస్టు 20: ప్రమాదవశాత్తు రైల్లోంచి కింద పడిన గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందాడు. సికింద్రాబాద్ రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. మౌలాలి – లాలాగూడ రైల్వే స్టేషన్ల మధ్య గుర్తు తెలియని ఓ వ్యక్తి రైల్లోంచి కింద పడిపోయి.. తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మృతుడి వయస్సు సుమారు 35 ఏండ్లు ఉంటాయని, సంబంధీకులు ఎవరైనా ఉంటే సికింద్రాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## 23న జాతీయ అంతరిక్ష దినోత్సవం

### హైదరాబాద్ విద్యాధికారి రోహిణీ

సిటీబ్యూరో, ఆగస్టు 20(నమస్తే తెలంగాణ): ఈ నెల 23న జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ప్రతి పాఠశాలలో అంతరిక్ష పరిశోధన అంశాలపై 22, 23న విద్యార్థులకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను హైదరాబాద్ జిల్లా విద్యాధికారి రోహిణి సూచించారు. చంద్రయాన్ –3 విజయంపై అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు భారత్ ఆన్ ది మూన్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అంతరిక్ష సాంకేతికత, ఇస్రో విజయాలు.. తదితర అంశాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహించాలని పేర్కొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**EDUCATION**

★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, B.Ed, B.P.Ed, MBA, MCA, B.Sc (Agri), 10th, Inter, B.Sc (నర్సింగ్), GNM. 4 నెలల్లో పరీక్షలు Ph: 8866977112, 339. NT-331669

**BUSINESS OFFER**

★మంచి రన్నింగ్‌లో ఉన్న Biscuits Chikki హోల్‌సేల్ బిజినెస్ చేయడానికి Investment Partner కావలెను. 8106734546. NT-331717

**PACKERS & MOVERS**



★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-325893

**CHITS**

★కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25 లక్షలు, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. Vacant చిట్స్ కలవు. సంప్ర: 8464919899. NT-326042

**GOLD FINANCE**



★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-332623

**OLD AGE HOME**



★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్. ఉప్పల్ మరియు ECIL–కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-331709

**PLOT FOR SALE**



★DTCP & RERA Approved Villa Plot జస్ట్ 6 లక్షలు మాత్రమే నియర్ యాదాద్రి ఆలేరు కొలనుపాక రిసార్ట్స్ మెంబర్‌షిప్ ఫ్రీ. 6304274859. NT-339543

**PLOT FOR SALE**

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP ఓపెన్ ప్లాట్స్ బెంగళూర్ హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును, బ్యాంకు లోన్ Available, Ph: 8885731233, 9948033142. NT-326216

★షాద్‌నగర్ @ కేశంపేట్‌లో DTCP లేఔట్‌లో, ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 40 EMI పద్ధతిలో 75 గజాల ఓపెన్ ప్లాట్స్ కలవు. నెలకు 10 వేలు మాత్రమే. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. సైట్ విజిట్ కొరకు: 9949695027. NT-331722

★ఔషపూర్ & కేపాల్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్‌తో HMDA ప్రాజెక్ట్, 70% బ్యాంకు లోన్‌తో కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్రదించండి: 9494810299. NT-339550

★హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీగా... ప్రపంచ పర్యాటక క్షేత్రంగా... మరో న్యూయార్క్‌గా... మహేశ్వరం, కందుకూర్, ముచ్చర్లలో ఇప్పుడు తక్కువ రేట్లలో ప్లాట్లు. Cont: 8008091512. NT-332631

**HMDA PLOTS**

★ఔషపూర్ కేపాల్ ఎయిమ్స్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్ లేఔట్ & 70% బ్యాంక్ లోన్ సౌకర్యంతో అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన మా HMDA ప్రాజెక్టులో ప్లాట్లు కొనే సువర్ణ అవకాశం. మొదటి 5 ప్లాట్ల బుకింగ్‌కు 5 గ్రాముల బంగారం ఉచితం. సంప్ర: శంకర్–9848028322. NT-336701

**WANTED**

★స్త్రీ/పుIIలు సెక్యూరిటీ గార్డ్స్, ASO, Qly: 10th-డిగ్రీ, 8 గంటలు, జీతం: 25 to 35 వేలు, Ex సర్వీస్‌మెన్ 8 గంటలు, జీతం: 30 వేలు, హౌస్‌కీపింగ్ 12 వేలు–15 వేలు All ఏరియాస్. Ph: 9030121804. NT-339549

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073. NT-325792-All

★అర్జెంటుగా హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు కార్ డ్రైవర్స్ కావలెను. సంప్ర: 9392663777, 9246663777. NT-336703

**CHANGE OF NAME**

★I, RAMARAJU HEMALATHA, W/o. Boggram Chakradhar. Hereby state that Surname of My Husband is wrong in My Passport. The actual Name is BOGGRAM but itnos printed as BANGARAM. NT-055

★I, SVS RAGHUNATH REDDY alias SINGIREDDY VENKATA SANTOSH RAGHUNATH REDDY, S/o. Singireddy Vishnu Reddy, R/o. 18-53, MES Colony, Venkatapuram, Alwal, Secunderabad, District: Hyderabad, State: Telangana-500 015 have Changed My Name to SINGIREDDY RAGHUNATH REDDY for all future purposes. NT-331670

**LOST**

★I, VARANASI ABHIRAM SHARMA, S/o. Srinivasulu, Aged 21 Yrs., Occ: B.Tech Student, Flat No. 405, Sai TNR Elite Apartment, Sai Nagar Colony, Bairamalguda, Saroornagar, Rangareddy. Lost My Original Passport No. B8192468, issued on 06/12/2023 was misplaced by me at OMNI Hospital area, Chaitanyapuri on 18/08/2024 while travelling on my Bike was not trased out inspite of my best efforts putin. Finder may Ph: 7569638295. NT-332591

★I, PATHAK PRASAD, S/o. Pathak Prabhakar, Plot No. 4129/97, Sai Baba Temple, Prashant Nagar, Vanasthalipuram, Ranga Reddy Dist, Telangana-500 070. I Lost My Original Passport bearing No. J6329224 on 12/08/2024 while I am travelling on Bus NGO's Colony to Secunderabad (1V BUS). If any found, Contact: 9014 609976. NT-332592

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L.: 9182777125
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
ఉప్పల్, తార్నాక : 9182777806
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205


# నూతన టైమ్ టేబుల్‌ను మార్చాలి

### చీఫ్ సెక్రటరీకి వినతి పత్రం సమర్పించిన పీఆర్‌జీటీఏ



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి ఉపాధ్యాయ ఎంఎల్‌సీ కూర రఘోత్తంరెడ్డితో కలిసి వినతి పత్రం సమర్పించిన పీఆర్‌జీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు వేమిరెడ్డి దిలీప్‌కుమార్ రెడ్డి, టీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్ రెడ్డి

అబిడ్స్, ఆగస్టు 20: సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పీఆర్‌జీటీఏ, టీఆర్‌టీయూ టీఎస్ ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఉపాధ్యాయ ఎంఎల్‌సీ కూర రఘోత్తంరెడ్డి, పీఆర్‌జీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు వేమిరెడ్డి దిలీప్‌కుమార్ రెడ్డి, టీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డి కలిసి చీఫ్ సెక్రటరీ శాంతికుమారికి వినతి పత్రం అందజేసి, సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గురుకులాలలో మార్చిన ప్రస్తుత టైమ్ టేబుల్‌ను మార్చాలని, టైమ్ టేబుల్ మార్చడంతో ఇబ్బందులు ఏర్పడి పిల్లల అభివృద్ధి కుంటుపడుతోందన్నారు. అన్ని రెసిడెన్షియల్ సంస్థల్లో స్థానభ్రంశం చెందిన 317 మంది ఉద్యోగుల అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని, వారికి ప్రాధాన్య జోన్‌లకు తిరిగి కేటాయించాలని కోరారు. అన్ని గురుకుల ఉద్యోగుల జీతాలు 010 ఖాతా ద్వారా మాత్రమే పంపిణీ చేయాలని, పబ్లిక్, జనరల్ సెలవు దినాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సీసీఎల్ క్లెయిమ్ చేయడానికి అవకాశం కల్పించాలన్నారు. అన్ని గురుకుల పాఠశాలలు, కళాశాలలకు రెండో శనివారం సెలవుగా ప్రకటించాలని, మరిన్ని డిమాండ్‌లను తమ వినతిపత్రంలో పెట్టగా.. అందుకు చీఫ్ సెక్రటరీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అంతకు ముందు ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డికి కూడా వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. వినతిపత్రం సమర్పించిన వారిలో పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, పీఆర్‌జీటీఏ సెక్రటరీ వేముల స్వప్న, టీఆర్‌జీటీఏ ట్రెజరీస్ అధ్యక్షుడు పానుగంటి విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# కార్మికుడి మృతి.. యాజమాన్యం చేయూత



ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి యాజమాన్యం తరఫున రూ.14 లక్షల చెక్కును అందజేస్తున్న ప్రతినిధులు

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 20: కార్మికులకు అండగా ఉంటూ.. వారి హక్కుల కోసం పోరాడుతున్నామని రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి అన్నారు. పరిశ్రమలో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుడి కుటుంబానికి యాజమాన్యంతో చర్చించి రూ.14 లక్షల ఆర్థిక సహాయాన్ని ఇప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన మోసిన్‌ఖాన్ (34) టీఎన్‌జీవోస్ కాలనీలో తన కుటుంబ సభ్యులతో కలిసి జీవిస్తున్నాడు. కాటేదాన్‌లో ఉన్న పహల్ ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ బిస్కెట్ పరిశ్రమలో పని చేస్తున్నాడు. సోమవారం పరిశ్రమలో పని చేస్తున్న సమయంలో షార్ట్‌సర్క్యూట్ కారణంగా మోసిన్‌ఖాన్ మృతి చెందాడు. మోసిన్‌ఖాన్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. దీంతో పరిశ్రమ యాజమాన్యంతో చర్చించి రూ.14 లక్షలు చెక్కు రూపంలో అందజేసినట్టు జైపాల్‌రెడ్డి తెలిపారు. మృతదేహాన్ని వారి స్వస్థలానికి తరలించేందుకు రూ.70 వేలు అంబులెన్స్ ఖర్చు సైతం ఇప్పించినట్లు చెప్పారు. ఈ డబ్బులు ఇద్దరు పిల్లల పేర్లపై బ్యాంకులో డిపాజిట్ చేశామన్నారు. కార్మికుల పక్షాన ఉంటూ వారికి సరైన సమయంలో సరైన న్యాయం జరిగేలా సహాయ సహకారాలు అందిస్తున్నామని జైపాల్‌రెడ్డి తెలిపారు.

# సైబర్ నేరగాళ్ల కొత్త మోసాలు

### అమాయకులు దొరికితే బ్యాంకు ఖాతాలు లూటీ

సిటీబ్యూరో, ఆగస్టు 20 (నమస్తే తెలంగాణ): సైబర్‌నేరగాళ్లు రోజుకో కొత్త తరహా మోసానికి తెరలేపుతున్నారు. ఇటీవల ప్రతి గంటకు ఒక కొత్త నంబర్‌తో ఫోన్‌కాల్స్ వస్తున్నాయి. అందులో డ్రగ్స్ స్మగ్లింగ్‌తో పాటు మీకు ఇన్సూరెన్స్ కావాలా.? అంటూ.. ఇలా రక రకాల కారణాలు చెబుతూ కాల్స్ చేస్తున్నారు. పూర్తి వివరాలకు 9 నంబర్ నొక్కాలంటూ సూచిస్తున్నారు. ఏకంగా కాల్‌సెంటర్‌నే నిర్వహిస్తూ అందినకాడికి అమాయకుల నుంచి దోచుకునేందుకు సైబర్‌నేరగాళ్లు కుట్రలు పన్నుతున్నారు. సైబర్‌నేరగాళ్లు ప్రతి రోజు వందల సంఖ్యలో ఇలాంటి కాల్స్ చేస్తున్నారు. ఈ కాల్స్ అన్నీ గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, ఢిల్లీ, హర్యానా రాష్ట్రాలకు చెందిన ఫోన్ నంబర్లతో వస్తున్నాయి. సైబర్‌నేరగాళ్లు చేసే ఈ ఫోన్లకు స్పందించి, వాళ్లు చెప్పిన మాటలు వింటే మోసపోవడమే కాకుండా నిలువునా దోపిడీకి గురయ్యే ప్రమాదముంది.

#### నమ్మితే అంతే..

సైబర్‌నేరగాళ్లు చేస్తున్న ఇలాంటి ఫోన్‌కాల్స్‌తో అమాయకులు బలవుతున్నారు. కొందరు భయపడుతూ వారి ట్రాప్‌లో పడుతున్నారు. భయపడే వారినే లక్ష్యంగా చేసుకున్న సైబర్ నేరగాళ్లు.. తాము పోలీసులమంటూ బెదిరింపులకు దిగుతున్నారు. కొందరిని డిజిటల్ అరెస్ట్ చేసి, ఆ తరువాత పరిశీలన పేరుతో బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. సైబర్ నేరగాళ్లు ఈ విధంగా ప్రతిరోజూ వందల మందికి ఫోన్‌కాల్స్ చేస్తున్నారు. నేరగాళ్ల మాటలు నమ్మిన బాధితులు.. వారు చెప్పినట్టు చేసి చేతులు కాల్చుకుంటున్నారు. ఇలా దాదాపు వంద మందికి పైగా ఫోన్ చేస్తున్నారు. వీరిలో ఒకరిద్దరు అమాయకులు ఉంటే చాలు.. వారి ఖాతాలను నేరగాళ్లు ఖాళీ చేస్తున్నారు.

# • మూడు గంటలూ రోడ్డుపైనే..



ఖైరతాబాద్, ఆగస్టు 20: ఖైరతాబాద్‌లోని పాఠ్య పుస్తక ముద్రణాలయం (టెక్ట్స్‌బుక్ ప్రెస్) చెరువులా మారింది. మంగళవారం ఉదయం కురిసిన భారీ వర్షానికి కార్యాలయం ఆవరణ మొత్తం మోకాళ్లోతు నీరు చేరింది. ఉదయం విధులకు వచ్చిన ఉన్నతాధికారులు, ఉద్యోగులు, సిబ్బంది అందులోకి వెళ్లలేక రోడ్డుపైనే ఉండిపోయారు. సుమారు మూడు గంటల సేపు నిరీక్షణ తర్వాత తిరిగి విధుల్లోకి వెళ్లారు. ఓల్డ్ సీఐబీ క్వార్టర్స్‌కు కార్యాలయం ఆనుకొని ఉండటంతో ఆ వరద నీరు మొత్తం ప్రతి వర్షాకాలంలో పాఠ్యపుస్తక ముద్రణాలయంలోకి చేరుతోంది. ఓల్డ్ సీఐబీ క్వార్టర్స్ సమస్య తీరితే తమకు పరిష్కారం లభిస్తుందని పలువురు ఉద్యోగులు తెలిపారు.



రాంనగర్ బస్తీల్లో శునకాలు స్వైర విహారం చేస్తున్నాయి. ఇటీవల పెరిగిన శునకాల దాడులను గుర్తు చేసుకుంటున్న స్థానికులు భయంతో వణికిపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



చిత్రపురికాలనీలో నిబంధనలను అతిక్రమించి నిర్మించిన విల్లాలను కూల్చివేస్తున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు

## అనుమతులు లేని విల్లాల కూల్చివేత

మణికొండ, ఆగస్టు 20: చిత్రపురికాలనీలో అనుమతులకు మించి నిర్మిస్తున్న ఏడు విల్లాలను మణికొండ మున్సిపాలిటీ అధికారులు మంగళవారం కూల్చివేసేందుకు శ్రీకారం చుట్టారు. దీంతో గత కొన్ని రోజులుగా చిత్రపురికాలనీలో చోటు చేసుకుంటున్న అంతర్గత విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. గుట్టుచప్పుడు కాకుండా నిర్మిస్తున్న అక్రమ విల్లాలపై స్థానికులు కొంత మంది టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన మున్సిపాలిటీ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా విల్లాలను నిర్మిస్తున్నట్లు గుర్తించారు. చిత్రపురికాలనీలో 220 విల్లాల నిర్మాణం కోసం అనుమతులు పొందిన ఆ సొసైటీ సభ్యులు.. అందుకు భిన్నంగా ఏడు విల్లాలను అక్రమంగా నిర్మిస్తున్నారు. ఇవన్నీ మాస్టర్‌ప్లాన్ రోడ్డులోనే నిర్మించినట్లు అధికారులు తెలిపారు. నిబంధనలను అతిక్రమించడంతో పాటు రోడ్డులో విల్లాలను నిర్మించడం సరికాదని, టౌన్‌ప్లానింగ్ అధికారులు నోటీసులు జారీ చేసినా సదరు నిర్మాణదారులు స్పందించకపోవడంతో మంగళవారం టీపీవో సంతోష్‌సింగ్ నేతృత్వంలో కూల్చివేతలను చేపట్టారు. మొదటిరోజు రెండు విల్లాలను కూల్చివేశామన్నారు. నిబంధనలను ఉల్లంఘించినవారు ఎవరైనా సరే చర్యలు తప్పవని టౌన్‌ప్లానింగ్ అధికారి సంతోశ్ సింగ్ తెలిపారు.

## నలుపు రంగు క్యారెట్లలో అధిక పోషకాలు

సిటీబ్యూరో, ఆగస్టు 20(నమస్తే తెలంగాణ): ఎరుపు, ఆరెంజ్ రంగుల్లో లభించే క్యారెట్లలో కంటే నలుపు రంగులో ఉండే క్యారెట్లలో అధిక పోషకాలు ఉన్నట్టు ప్రతిష్టాత్మకమైన అమెరికన్ జర్నల్ హెలియాన్‌లో పతంజలి చేసిన అధ్యయనం ప్రచురితమైంది. మార్కెట్‌లో లభించే క్యారెట్లపై పతంజలి అధ్యయనం చేసింది. ఎలాంటి క్యారెట్లు తీసుకుంటే ఆరోగ్యమో వివరించింది. కాగా, అన్ని క్యారెట్లు పోషకాహారంతో కూడినవేనని, నలుపు రంగు క్యారెట్లు మరింత పోషక విలువలు కలిగి ఉన్నాయని పేర్కొంది. ఈ సందర్భంగా ఆచార్య బాలకృష్ణ మాట్లాడుతూ.. ఈ పరిశోధన మన ప్రాచీన గ్రంథాలలో పొందుపరిచిన అపారమైన విజ్ఞానానికి నిదర్శనమని కొనియాడారు.

## సెప్టెంబర్ 10న డాక్ అదాలత్

ఖైరతాబాద్, ఆగస్టు 20: భారతీయ పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న డాక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు. చీఫ్ పోస్టు మాస్టర్ నేతృత్వంలో ఆయన కార్యాలయంలో ఉదయం 11 గంటలకు వర్చువల్‌గా జరిగే డాక్ అదాలత్‌తో ఖాతాదారులు తమ సమస్యలను వివరించి పరిష్కరించుకోవచ్చని సూచించారు.

## కోల్‌కత్తా ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలి

### ఆపీ (ఏఏపీఐ) అధ్యక్షుడు డాక్టర్ సతీశ్ కత్తుల



వెంగళరావునగర్, ఆగస్టు 20: కోల్‌కత్తా ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ విద్యార్థినిపై జరిగిన హత్యాచార ఘటనను ఏఏపీఐ (అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియాన్ ఆరిజన్) ప్రెసిడెంట్ డాక్టర్ సతీశ్ కత్తుల ఒక ప్రకటనలో ఖండించారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నామన్నారు. ఇలాంటి అమానవీయ ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని, కేసు దర్యాప్తును వేగవంతం చేసి దోషులను ఉరితీయాలని ఆయన డిమాండ్ చేశారు.

## కారు ఢీకొని విద్యార్థి మృతి

చిక్కడపల్లి, ఆగస్టు 20: వేగంగా వచ్చిన కారు ఢీకొట్టడంతో ఓ విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సీతయ్య కథనం ప్రకారం.. బీహార్‌కు చెందిన నిఖిల్ కుమార్ (22) రాంనగర్‌లోని పయనీర్ హోటల్ మేనేజ్‌మెంట్‌లో ఫైనలియర్ చదువుతున్నాడు. మంగళవారం మధ్యాహ్నం రాంనగర్ చౌరస్తా నుంచి వీఎస్‌టీ రోడ్డులో అతడు తన పల్సర్ వాహనంపై వెళ్తున్నాడు. అదే క్రమంలో ఎదురుగా వేగంగా వచ్చిన ఓ కారు ఢీకొట్టడంతో నిఖిల్‌కుమార్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించినట్టు పోలీసులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

అబిడ్స్, ఆగస్టు 20: వాహనం ఢీకొన్న ఘటనలో తీవ్ర గాయాలపాలై దవాఖానలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన అబిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తాజ్‌మహల్ హోటల్ వద్ద జరిగింది. ఎస్‌ఐ సుధాకర్ కథనం ప్రకారం.. తాజ్‌మహల్ హోటల్ ప్రాంతంలోని ఫుట్‌పాత్‌లపై నివాసముండే ఎండీ గౌస్‌ను ఈనెల 17న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో అతడి రెండు కాళ్లకు బలంగా దెబ్బలు తగిలాయి. పోలీసులు చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానలో చేర్పించారు. ఆ సమయంలో తన పేరు ఎండీ గౌస్‌గా బాధితుడు చెప్పాడు. చికిత్స పొందుతూ అతడు మృతి చెందాడు. మృతుడి వివరాల కోసం పీఎస్‌లో సంప్రదించాలని అబిడ్స్ పోలీసులు కోరారు.

## జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు

### ముగ్గురి అరెస్టు.. సెల్‌ఫోన్లు స్వాధీనం

మారేడ్‌పల్లి, ఆగస్టు 20: మొబైల్ ఫోన్లను దొంగిలిస్తున్న ఇద్దరు పాత నేరస్తులను, వాటిని కొనుగోలు చేస్తున్న రిసీవర్‌ను గోపాలపురం పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. నిందితుల వద్ద నుంచి 5 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. రాణిగంజ్ ప్రాంతానికి చెందిన మహ్మద్ మస్తాన్(22), సికింద్రాబాద్ ప్రాంతానికి చెందిన మహ్మద్ యాకూబ్ (23)కూలీలు. వీరిద్దరూ గోపాలపురం పరిధిలోని పలు టెంట్‌హౌజ్‌ల్లో కూలీలుగా పనిచేస్తూ సెల్‌ఫోన్ దొంగతనాలకు పాల్పడున్నారు. ఇందులో మహ్మద్ యాకూబ్‌పై హత్య, హత్యాయత్నం, దోపిడీ కేసులు ఉన్నాయి. మహ్మద్ మాస్తాన్ గంజాయి వ్యాపారం చేస్తూ గతంలో పోలీసులకు పట్టుబడ్డారు. వీరిద్దరిపై నగరంలోని పలు పోలీస్‌స్టేషన్లలో కేసులు ఉన్నాయి. సులభంగా డబ్బులు సంపాదించాలనే ఆశతో సెల్‌ఫోన్లను దొంగిలిస్తూ, వచ్చిన సొమ్ముతో జల్సాలు చేస్తున్నారు. బాధితుల నుంచి ఫిర్యాదులు రావడంతో పోలీసులు నిఘాను ముమ్మరం చేశారు. నిందితులు మహ్మద్ మస్తాన్, మహ్మద్ యాకుబ్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా.. చేసిన నేరాలను ఒప్పుకున్నారు. చోరీ చేసిన సెల్‌ఫోన్లను ముషీరాబాద్ నివాసి సయ్యద్ మస్తాన్(23)కు విక్రయించినట్టు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.